క్లుప్తంగా

దామరచర్ల తహసీల్దార్‌గా గణేష్



మిర్యాలగూడ: దామరచర్ల నూతన తహసీల్దార్‌గా గణేష్ బుధవారం కార్యాలయంలో బాధ్యతలు స్వీకరించారు. చండూరు తహసీల్దార్‌గా పనిచేస్తున్న గణేష్ ఇక్కడికి బదిలీపై వచ్చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండలంలో రైతులు, ప్రజలకు అందుబాటులో ఉంటూ వారు ఎదుర్కొంటున్న భూ సమస్యలను పరిష్కరించేందుకు తనవంతు కృషి చేస్తానని తెలిపారు.

ఆయుష్మాన్ భారత్‌ను సద్వినియోగం చేసుకోవాలి



ఈ కేవైసీ నమోదు చేసుకుంటున్న గిరిజనులు

పెద్దవూర: కేంద్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన భారత ప్రధానమంత్రి జన్ ఆరోగ్య యోజన ఆయుష్మాన్ భారత్ పథకాన్ని ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని గిరిజన మోర్చా బీజేపీ నియోజకవర్గ కన్వీనర్ పాల్తీ శంకర్‌నాయక్ కోరారు. బుధవారం పెద్దవూర మండలంలోని పాల్తీతండాలో ఏర్పాటు చేసిన ఈ కేవైసీ నమోదు కేంద్రాన్ని ఆయన ప్రారంభించి మాట్లాడారు. తెలుపు రంగు రేషన్ కార్డు ఉన్న ప్రతి ఒక్కరూ ఈ పథకానికి అర్హులని, 1350 రకాల వైద్య సేవలకు ఈ పథకం వర్తిస్తుందని, రూ.5లక్షల వరకు లబ్ధిపొందవచ్చని పేర్కొన్నారు. కార్యక్రమంలో గ్రామస్తులు పాల్తీ హరిలాల్, సోమ్లా, వెంకట్రామ్, ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.

'వర్గీకరణ చేయని బీజేపీని భూస్థాపితం చేయాలి'



పాదయాత్ర చేస్తున్న ఎంఎస్‌పీ నాయకులు

పెద్దవూర: ఎస్సీ వర్గీకరణ చేయని బీజేపీని భూస్థాపితం చేయాల్సిన సమయం ఆసన్నమైందని మహాజన సోషలిస్టు పార్టీ రాష్ట్ర సమన్వయ కర్త జానకిరామయ్యచౌదరి, జిల్లా ఇన్‌చార్జ్ ఆడెపు నాగార్జునమాదిగ అన్నారు. మహాజన నేత మంద కృష్ణ మాదిగ పిలుపుమేరకు చేపట్టిన మహాజన సంగ్రామ పాదయాత్ర తొమ్మిదవ రోజు బుధవారం పెద్దవూర మండల కేంద్రం నుంచి సంగారం, పోతునూరు గ్రామాలకు చేరుకుంది. ఈసందర్భంగా నిర్వహించిన సభల్లో వారు మాట్లాడారు. ఎస్సీ వర్గీకరణ చేస్తామని మాట ఇచ్చి తప్పినందుకు బీజేపీ ప్రభుత్వంపై తాడోపేడో తేల్చుకోవటానికి ఏప్రిల్ 3న బీజేపీ రాష్ట్ర కార్యాలయం ముట్టడి చేపడుతున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో పాదయాత్ర రథసారధి ఏపూరి రాజుమాదిగ, బొజ్జ సైదులుమాదిగ, నియోజకవర్గ ఇన్‌చార్జ్ మడుపు శ్రీనివాస్, నాయకులు ఏర్పుల వెంకటయ్య, బొజ్జ చిన్న, కుడుముల వెంకటయ్య, సత్యరాజ్ పాల్గొన్నారు.

'బీసీలకు రాష్ట్ర ప్రభుత్వం మొండిచేయి'

దేవరకొండ : రాష్ట్రంలో మూడు ఎమ్మెల్సీ స్థానాలు ఖాళీ అయితే వాటిని అగ్రకులాల వారికి ఖరారు చేసి, జనాభాలో 50 శాతానికిపైగా ఉన్న బీసీలకు ప్రభుత్వం మొండిచేయి చూపిందని బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర నాయకుడు చింతపల్లి శ్రీనివాస్‌గౌడ్ బుధవారం ఒక ప్రకటనలో ఆరోపించారు. రాబోయే ఎన్నికల్లో అధికార పార్టీకి బీసీలు తగిన బుద్ధి చెబుతారని తెలిపారు.

టీడీపీతోనే పేదల సమస్యలకు పరిష్కారం

మిర్యాలగూడ టౌన్ : రాష్ట్రంలో టీడీపీ అధికారంలోకి వస్తేనే బడుగు, బలహీన వర్గాల సమస్యలు పరిష్కారమవుతాయని ఆ పార్టీ జాతీయ క్రమశిక్షణ కమిటీ సభ్యుడు బంటు వెంకటేశ్వర్లు అన్నారు. బుధవారం టీడీపీ రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు మిర్యాలగూడ పట్టణంలోని షాబునగర్‌లో ఇంటింటికి టీడీపీ కార్యక్రమాన్ని ఆయన ప్రారంభించి మాట్లాడారు. టీడీపీ పట్టణ నాయకుడు వడ్డేపల్లి శ్రీనివాస్ అధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో చిలకల వెంకన్న, ఉప్పలపాటి గోపాలకృష్ణ, నసీరుద్దీన్‌బాబా, శ్రీనివాస్, నూకపంగ కాశయ్య, మచ్చ సైదులు, నగేష్, వెంకటేశ్వర్లు, పోట్ల శంకర్‌రావు, కొండారెడ్డి, ఏచూరి అనంత రాములు, ప్రభాకర్ తదితరులున్నారు.

బాధిత కుటుంబానికి ఆర్థికసాయం

చందంపేట : నేరెడుగొమ్ము మండలంలోని తిమ్మాపురం గ్రామానికి చెందిన సూరేపల్లి నారాయణ కొంతకాలంగా అనారోగ్యంతో బాధపడుతూ చికిత్స పొందుతున్నాడు. ఆయనకు నలుగురు కుమార్తెలు, కుమారుడు. నారాయణ అనారోగ్యం దృష్ట్యా కుటుంబ పోషణ భారంగా మారింది. విషయం తెలుసుకున్న హెల్పింగ్ హ్యాండ్స్ అసోసియేషన్ సభ్యులు బాధిత కుటుంబానికి రూ.10వేల ఆర్థిక సాయం అందజేశారు. వారి వెంట అన్వేష్‌రెడ్డి, హనుమంతుసాయి ఉన్నారు.

మహిళా సాధికారతకు కేసీఆర్ కృషి



డిప్యూటీ డీఎంహెచ్ఓ కృష్ణకుమారిని సన్మానిస్తున్న ఎమ్మెల్యే రవీంద్రకుమార్



నిడమనూరులో చెక్కు అందజేస్తున్న ఎమ్మెల్యే నోముల భగత్

● ఎమ్మెల్యే రవీంద్రకుమార్

దేవరకొండ : మహిళా సాధికారతకు సీఎం కేసీఆర్ కృషి చేస్తున్నారని ఎమ్మెల్యే రమావత్ రవీంద్రకుమార్ అన్నారు. అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకొని బుధవారం దేవరకొండ పట్టణంలోని సాయిశివ గార్డెన్స్‌లో మహిళా సంఘాలకు వడ్డీ లేని రుణాలను పంపిణీ చేసి మాట్లాడారు. కార్యక్రమంలో ఆర్డీఓ గోపిరాం, ఎంపీపీలు నల్లగాసు జాన్‌యాదవ్, వంగాల ప్రతాప్‌రెడ్డి, జెడ్పీటీసీ మారుపాకుల అరుణ, కంకణాల ప్రవీణ, మున్సిపల్ చైర్మన్ ఆలంపల్లి నర్సింహ పాల్గొన్నారు.

మహిళా ఆరోగ్యమే ప్రభుత్వ లక్ష్యం

డిండి: మహిళా ఆరోగ్యమే బీఆర్ఎస్ ప్రభుత్వ లక్ష్యమని దేవరకొండ ఎమ్మెల్యే రమావత్ రవీంద్రకుమార్ అన్నారు. బుధవారం డిండి మండల కేంద్రంలోని ప్రభుత్వ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో నిర్వహించిన అంతర్జాతీయ మహిళా దినోత్సవానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై ఆరోగ్య మహిళా కేంద్రాన్ని ప్రారంభించారు. కార్యక్రమంలో దేవరకొండ డిప్యూటీ డీఎంహెచ్ఓ కృష్ణకుమారి, సర్పంచ్ మేకల సాయమ్మ, ఉప సర్పంచ్ నూకం వెంకటేష్, ఎంపీడీఓ గిరిబాబు, ఎంపీటీసీలు పాల్గొన్నారు.

మహిళలను ప్రోత్సహించాలి

మిర్యాలగూడ టౌన్: సమ సమాజ నిర్మాణం కోసం అన్ని రంగాల్లో నిర్ణయాత్మక పాత్ర పోషించేలా మహిళలను ప్రోత్సహించాలని మిర్యాలగూడ ఆర్డీఓ చెన్నయ్య అన్నారు. బుధవారం మిర్యాలగూడ పట్టణంలోని ఎన్ఎస్‌పీ క్యాంపులో గల సుందరయ్య పార్క్‌లో మున్సిపల్ శాఖ, మెప్మా ఆధ్వర్యంలో వివిధ రంగాల్లో పని చేస్తున్న 42 మంది మహిళలతో పాటు మహిళా కౌన్సిలర్లు, డాక్టర్లు, మున్సిపల్ సిబ్బందిని సన్మానించారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ తిరునగరు భార్గవ్, మున్సిపల్ కమిషనర్ రవీందర్‌సాగర్, ఎంపీడీఓ జ్యోతిలక్ష్మి, మెప్మా టీఎంసీ పోతేపాక బక్కయ్య, కౌన్సిలర్లు తదితరులున్నారు. అదేవిధంగా పట్టణంలోని మేదరి సంఘం భవనంలో మహిళా దినోత్సవం నిర్వహించారు. పట్టణంలోని ఆదిత్య పాఠశాలలో ఉత్తమ మహిళలుగా లలితకుమారి, ప్రశాంతి, నాగేంద్రలను గుర్తించి సత్కరించారు.

చిన్నారులతో శాస్త్రీయ నృత్య ప్రదర్శన

మిర్యాలగూడ: మిర్యాలగూడ మండలంలోని శ్రీనివాస్‌నగర్‌లో బుధవారం గ్రామపంచాయతీ ఆధ్వర్యంలో చిన్నారులతో శాస్త్రీయ నృత్య ప్రదర్శన నిర్వహించారు. విజేతలకు రూ.10వేల చొప్పున నగదు అందజేశారు. కార్యక్రమంలో సర్పంచ్ భోగవెల్లి వెంకటరమణచౌదరి, ఎంపీడీఓ జ్యోతిలక్ష్మి, ఎంపీటీసీ సుజాత పాల్గొన్నారు.

దేశానికే తెలంగాణ ఆదర్శం

నిడమనూరు: తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలు దేశానికి ఆదర్శంగా నిలిచాయని ఎమ్మెల్యే నోముల భగత్ అన్నారు. బుధవారం అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా నిడమనూరు మండల కేంద్రంలో డ్వాక్రా మహిళలను సన్మానించారు. స్వయం సహాయక సంఘాలకు మంజూరైన రూ.2.35 కోట్ల విలువైన చెక్కులను అందజేశారు. కార్యక్రమంలో జెడ్పీ వైస్ చైర్మన్ ఇరిగి పెద్దులు, పీడీ రాజ్‌కుమార్, ఎంపీపీ బొల్లం జయమ్మ, మార్కెట్ చైర్మన్ మర్ల చంద్రారెడ్డి, ఎంపీడీఓ ప్రమోద్‌కుమార్, సాగర్ మున్సిపాలిటీ చైర్ పర్సన్ కర్నఅనూష, తాటి సత్యపాల్ పాల్గొన్నారు.

నిడమనూరు: నిడమనూరు పీహెచ్‌సీలో బుధవారం మహిళా ఆరోగ్యం- ఇంటికి సౌభాగ్యం కేంద్రాన్ని ఎమ్మెల్యే నోముల భగత్ ప్రారంభించారు. కార్యక్రమంలో జడ్పీ వైస్ చైర్మన్ ఇరిగి పెద్దులు, ఎంపీపీ బొల్లం జయమ్మ, మార్కెట్ చైర్మన్ మర్ల చంద్రారెడ్డి, డాక్టర్ మదన్‌కుమార్, బొల్లం రవి, తాటి సత్యపాల్, భాస్కరి నారాయణ, కొండల్, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

అన్ని రంగాల్లో అభివృద్ధి చెందాలి

హాలియా : మహిళలు అన్ని రంగాల్లో అభివృద్ధి చెందాలని హాలియా మున్సిపల్ చైర్‌పర్సన్ వెంపటి పార్వతమ్మ అన్నారు. బుధవారం హాలియా మున్సిపాలిటీ ఆధ్వర్యంలో మున్సిపల్ చైర్‌పర్సన్‌తో పాటు కోఆప్షన్ సభ్యులు, మహిళా సిబ్బందిని సన్మానించారు. అదే విధంగా యువజన కాంగ్రెస్ జిల్లా అధ్యక్షుడు గౌనీ రాజా రమేష్ యాదవ్ ఆధ్వర్యంలో అనుముల మండల వైస్ ఎంపీపీ మాలే అరుణను సత్కరించారు. కార్యక్రమంలో హాలియా మున్సిపల్ చైర్‌పర్సన్ గౌరవ సలహాదారు వెంపటి శంకరయ్య, కౌన్సిలర్, కోఆప్షన్ సభ్యుడు, మున్సిపల్ సిబ్బంది తదితరులు ఉన్నారు.

గొడుగుల అందజేత

మిర్యాలగూడ: అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా మిర్యాలగూడలో వీధి వ్యాపారం చేసుకునే మహిళలకు మాజీ ఎమ్మెల్యే రేపాల శ్రీనివాస్ బుధవారం గొడుగులను పంపిణీ చేశారు.

పెద్దవూర: పెద్దగూడెం జెడ్పీ ఉన్నత పాఠశాలలో బుధవారం మధ్యాహ్న భోజన ఏజెన్సీ మహిళలను పాఠశాల ఉపాధ్యాయులు సన్మానించారు. హెచ్ఎం మారం రవీందర్, ఉపాధ్యాయులు ఉన్నారు.

మిర్యాలగూడ: పట్టణంలోని మినా మహిళా ఇంజినీరింగ్ కళాశాలలో బుధవారం అంతర్జాతీయ మహిళా దినోత్సవం నిర్వహించారు. కార్యక్రమంలో విద్యుత్ ఏఈ నిఖిత, కళాశాల చైర్మన్ మహమ్మద్ అలీ, కళాశాల డైరెక్టర్ షహలాబుతుల్, ప్రిన్సిపాల్ నేతల హరిబాబు తదితరులు పాల్గొన్నారు.

మిర్యాలగూడ అర్బన్: మిర్యాలగూడలోని అరోరా కళాశాలలో బుధవారం బీసీ మహిళా సంఘం ఆధ్వర్యంలో మహిళలను సన్మానించారు. కార్యక్రమంలో టూటౌన్ ఎస్ఐ వెంకటేశ్వర్లు, బీసీ మహిళా సంఘం జిల్లా కార్యదర్శి బంటు కవిత, బంజారా ఉద్యోగుల సంఘం జిల్లా అధ్యక్షుడు మాలోతు దశరథనాయక్, యాదవ సంఘం డివిజన్ ప్రధాన కార్యదర్శి చేగొండి మురళీయాదవ్, సైదమ్మ, కల్పన, స్పందన, రాజకుమార్, నాగమణి తదితరులున్నారు.

ఆరోగ్య మహిళ పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలి

గుర్రంపోడు : ఆరోగ్య మహిళ పథకాన్ని మహిళలు సద్వినియోగం చేసుకోవాలని ఎంపీపీల ఫోరం జిల్లా అధ్యక్షుడు మంచికంటి వెంకటేశ్వర్లు కోరారు. బుధవారం గుర్రంపోడు మండల కేంద్రంలో నిర్వహించిన అంతర్జాతీయ మహిళా దినోత్సవంలో ఆయన మాట్లాడారు. కార్యక్రమంలో పార్టీ మండల అధ్యక్షుడు గజ్జెల చెన్నారెడ్డి, బీఆర్ఎస్ మహిళా మండల అధ్యక్షురాలు కంచర్ల శ్రీవాణి, పీఏసీఎస్ చైర్మన్ అవుల వెంకన్న, ఉపాధ్యక్షుడు వెలుగు రవి, మండల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

తిరుమలగిరి(నాగార్జునసాగర్) : మండలంలోని శిల్పాపురం ప్రాథమిక పాఠశాలలో బుధవారం మహిళా దినోత్సవం నిర్వహించారు. ఈ సందర్భంగా మహిళలకు గ్రామస్థాయి ఆటల పోటీలు నిర్వహించారు. కార్యక్రమంలో సర్పంచ్ తుడుం రమణముత్తయ్య, ప్రధానోపాధ్యాయుడు కట్టెబోయిన సైదయ్య, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

దేవరకొండ: పట్టణంలోని ఎంపీడీఓ కార్యాలయంలో బుధవారం తెలంగాణ ప్రాంత ఉపాధ్యాయ సంఘం (టీపీయూఎస్) దేవరకొండ డివిజన్ కమిటీ ఆధ్వర్యంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవం నిర్వహించారు. ఈ సందర్భంగా డివిజన్ పరిధిలోని వివిధ ప్రభుత్వ విభాగాలకు చెందిన మహిళా ఉద్యోగులను సన్మానించారు. కార్యక్రమంలో ఎంఈఓ మాతృనాయక్, మోడల్ స్కూల్ ప్రిన్సిపాల్ సువర్ణ, చిత్తరంజన్, లెండాలె వినోద్, కట్టెబోయిన శ్రీనివాస్, రాజశేఖర్, శ్రీనివాస్, సంతోష్‌రెడ్డి, గణేశ్, రమేశ్, రామకృష్ణ తదితరులున్నారు.

చింతపల్లి : అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా బుధవారం చింతపల్లి మండల కేంద్రంలోని కస్తూర్బా పాఠశాలలో ఎంపీపీ కొండూరు భవానిపవన్‌కుమార్ ఆధ్వర్యంలో విద్యార్థులకు ఆట వస్తువులు పంపిణీ చేశారు. కార్యక్రమంలో సర్పంచ్ ముచ్చర్ల యాదగిరి, లింగంపల్లి వెంకటయ్య, ఎస్ఓ వాసవి తదితరులు పాల్గొన్నారు.

అడవిదేవులపల్లి : మండల కేంద్రంలోని రైతు వేదికలో బుధవారం మండల పరిషత్ ఆధ్వర్యంలో మహిళా ఎంపీటీసీలు, ఆశవర్కర్లు, అంగన్‌వాడీలు, ఏఎన్ఎంలను ఘనంగా సత్కరించారు. కార్యక్రమంలో ఎంపీపీ ధనావత్ బాలాజీనాయక్, జెడ్పీటీసీ క్షుద్ర సేవానాయక్, ఎంపీడీఓ మహ్మద్ షరీఫ్, సర్పంచ్‌ల ఫోరం అధ్యక్షుడు కొత్త మర్రెడ్డి, మాజీ ఎంపీపీ కూరాకుల మంగమ్మ, వైస్ ఎంపీపీ కూరాకుల మల్లేశ్వరీ, మార్కెట్ కమిటీ మాజీ డైరెక్టర్ పోలు నాగార్జున తదితరులున్నారు.

మిర్యాలగూడ: అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా బుధవారం దామరచర్ల మండల కేంద్రంలో సీపీఎం, సీఐటీయూ ఆధ్వర్యంలో మహిళా ఉద్యోగులు, కార్మికులను సత్కరించారు. కార్యక్రమంలో సీపీఎం మండల కార్యదర్శి మాలోతు వినోద్‌నాయక్, పాపానాయక్, దయానంద్, సుభాన, కరిమా, శాంతమ్మ పాల్గొన్నారు.

మహిళలను గౌరవించడం అందరి బాధ్యత

త్రిపురారం : మహిళలను బాధ్యతగా గౌరవించాలని నిడమనూరు వ్యవసాయ మార్కెట్ చైర్మన్ మర్ల చంద్రారెడ్డి అన్నారు. మహిళా దినోత్సవం సందర్భంగా బుధవారం త్రిపురారం పోలీస్‌స్టేషన్‌లో విధులు నిర్వహిస్తున్న కానిస్టేబుల్ సైదమ్మ, హోంగార్డు కవితలను ఆయన సన్మానించారు. కార్యక్రమంలో ఎస్ఐ శోభన్ బాబు, బీఆర్ఎస్ మహిళా మండల అధ్యక్షురాలు ధనలక్ష్మి, వెంకటేశ్వర్లు, సరిత, నాగమణి, సత్యనారాయణ పాల్గొన్నారు.

పెద్దఅడిశర్లపల్లి : మండలంలోని అంగడిపేట ఎక్స్‌రోడ్ వద్ద గల గుడిపల్లి పోలీస్‌స్టేషన్‌లో బుధవారం మహిళా దినోత్సవం నిర్వహించారు. ఈ సందర్భంగా స్టేషన్‌లోని మహిళా సిబ్బందిని ఎస్ఐ రంజిత్‌రెడ్డి ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో హెడ్ కానిస్టేబుల్ రాములునాయక్, యాదగిరి, రామకృష్ణ, లింగయ్య, కొండల్, లాలునాయక్ పాల్గొన్నారు.

మహిళలు అన్ని రంగాల్లో రాణించాలి

మిర్యాలగూడ: మహిళలు అన్ని రంగాల్లో రాణించాలని మాజీ ఎమ్మెల్యే జూలకంటి రంగారెడ్డి అన్నారు. పతంజలి ఆధ్వర్యంలో బుధవారం మండలంలోని అవంతీపురం వృద్ధాశ్రమంలో మహిళలను సన్మానించారు. కార్యక్రమంలో ఆశ్రమ నిర్వాహకులు మోహన్‌రెడ్డి, అఖిల్‌రెడ్డి, లక్ష్మయ్య, సూర్యారావు, గోవర్ధన్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

మిర్యాలగూడ: స్థానిక నారాయణ జూనియర్ కళాశాలలో జిల్లా గైనకాలజిస్టు సొసైటీ, ప్రజాసైన్స్ వేదిక ఆధ్వర్యంలో బుధవారం మహిళా దినోత్సవం నిర్వహించారు. కార్యక్రమంలో ప్రముఖ వైద్యురాలు జీవనజ్యోతి, కళాశాల ప్రిన్సిపాల్ కార్తీక్‌రెడ్డి, ప్రజాసైన్స్ వేదిక నాయకులు, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

మిర్యాలగూడ టౌన్ : మిర్యాలగూడ పట్టణంలోని మేరెడ్డి రామచంద్రారెడ్డి స్మారక గ్రంథాలయంలో బుధవారం ఎస్‌బీఆర్ ఫౌండేషన్ చైర్మన్ నల్లమోతు సిద్ధార్థ ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి పంపిణీ చేశారు. కార్యక్రమంలో డీఎస్పీ వెంకటగిరి, జేపీసీ కన్వీనర్ మాలి ధర్మపాల్‌రెడ్డి, బీఆర్ఎస్ పట్టణ కార్యదర్శి పెద్ది శ్రీనివాస్ గౌడ్, రూరల్ సీఐ సత్యనారాయణ, వన్ టౌన్‌సీఐ రాఘవేంద్ర, ఫౌండేషన్ సభ్యులు తదితరులున్నారు.



త్రిపురారం పోలీస్‌స్టేషన్‌లో మహిళా సిబ్బందిని సన్మానిస్తున్న మార్కెట్ చైర్మన్ మర్ల చంద్రారెడ్డి



మిర్యాలగూడ అర్బన్: అరోరా కళాశాలలో మహిళలను సత్కరిస్తున్న ఎస్ఐ వెంకటేశ్వర్లు



పెద్దగూడెం జెడ్పీహెచ్ఎస్‌లో మధ్యాహ్న భోజన కార్మికులను సన్మానిస్తున్న ఉపాధ్యాయులు



గుర్రంపోడులో మహిళలను సన్మానిస్తున్న ఎంపీపీల ఫోరం జిల్లా అధ్యక్షుడు తదితరులు



హాలియా : మున్సిపల్ చైర్‌పర్సన్‌తో పాటు సిబ్బందిని సన్మానిస్తున్న అధికారులు



మిర్యాలగూడ: మహిళా ఉద్యోగులను సన్మానిస్తున్న నాయకులు



దేవరకొండ: మహిళా ఉద్యోగులను సన్మానించిన టీపీయూఎస్ డివిజన్ కమిటీ

అన్ని రంగాల్లో రాణించాలి



మాట్లాడుతున్న డీఈఓ భిక్షపతి

మిర్యాలగూడ: మహిళలు అన్ని రంగాల్లో రాణించాలని డీఈఓ భిక్షపతి అన్నారు. బుధవారం మాడ్గులపల్లి మండలంలోని ఎంపీడీఓ కార్యాలయంలో నిర్వహించిన అంతర్జాతీయ మహిళా దినోత్సవంలో ఆయన పాల్గొని మాట్లాడారు. కార్యక్రమంలో ఎంపీడీఓ జితేందర్‌రెడ్డి, ఎంపీఓ రవికుమార్, ఎంపీటీసీ బట్టు రాధా, సర్పంచ్ కుక్కముడి చామంతి తదితరులు పాల్గొన్నారు.

డీఆర్‌డీఓ కాళిందినికి సన్మానం



కాళిందినిని సన్మానిస్తున్న మున్సిపల్ చైర్‌పర్సన్, కౌన్సిలర్లు

నాగార్జునసాగర్: అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకుని స్థానిక విజయవిహార్‌లో బుధవారం డీఆర్‌డీఓ కాళిందిని, మున్సిపల్ చైర్‌పర్సన్ కర్ణఅనూషారెడ్డిలను ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో నాగార్జునసాగర్ సీఐ నాగరాజు, కమిషనర్ రవీందర్‌రెడ్డి, వైస్‌చైర్మన్ బిన్నీ, కౌన్సిలర్లు, బీఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు.

మున్సిపల్ చైర్‌పర్సన్‌కు సన్మానం



నందికొండ మున్సిపల్ చైర్‌పర్సన్ అనూషారెడ్డిని సన్మానిస్తున్న అంగన్‌వాడీ టీచర్లు

నాగార్జునసాగర్: విజయవిహార్ అతిథి గృహంలో బుధవారం అంతర్జాతీయ మహిళా దినోత్సవం నిర్వహించారు. ఈ సందర్భంగా మున్సిపల్ కమిషనర్ రవీందర్‌రెడ్డి అధ్యక్షతన నందికొండ చైర్‌పర్సన్ కర్ణ అనూషారెడ్డి, మున్సిపల్ మహిళా ఉద్యోగులు, అంగన్‌వాడీ సూపర్‌వైజర్లకు, టీచర్లను ఘనంగా సన్మానించారు.

మహిళా ప్రజాప్రతినిధులు, అధికారులకు సన్మానం



ఎంపీపీ సరళను సన్మానిస్తున్న శ్రీనివాస్‌రెడ్డి

మిర్యాలగూడ: అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా బుధవారం మిర్యాలగూడ పట్టణంలోని ఎంపీడీఓ కార్యాలయంలోని రైతువేదికలో ఎంపీపీ నూకల సరళ, ఎంపీడీఓ గార్లపాటి జ్యోతిలక్ష్మితోపాటు మహిళా ఉద్యోగులను జిల్లా రైతుబంధు సమితి అధ్యక్షుడు చింతరెడ్డి శ్రీనివాస్‌రెడ్డి సన్మానించారు.

అంగన్‌వాడీ టీచర్ నర్మకు ప్రశంసాపత్రం

అడవిదేవులపల్లి : అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా బుధవారం అడవిదేవులపల్లి మండలం జిలకరకుంటతండాకు చెందిన కుర్ర నర్మా ఉత్తమ అంగన్‌వాడీ టీచరుగా ప్రశంసాపత్రం అందుకున్నారు. ఈ సందర్భంగా నల్లగొండలో ఆమెను ప్రాజెక్టు డైరెక్టర్ సుభద్ర సన్మానించారు.

దేవాలయాల అభివృద్ధికి ప్రభుత్వం కృషి



ధ్వజస్తంభ ప్రతిష్ఠాపనలో పాల్గొన్న ఎమ్మెల్యే

● ఎమ్మెల్యే కంచర్ల భూపాల్‌రెడ్డి

మిర్యాలగూడ: దేవాలయాల అభివృద్ధికి బీఆర్ఎస్ ప్రభుత్వం కృషి చేస్తోందని నల్లగొండ ఎమ్మెల్యే కంచర్ల భూపాల్‌రెడ్డి అన్నారు. బుధవారం మాడ్గులపల్లి మండలంలోని దాచారం గ్రామంలో నూతనంగా నిర్మించిన ఆంజనేయస్వామి ఆలయం, ధ్వజస్తంభ ప్రతిష్ఠాపనలో ఆయన పాల్గొని ప్రత్యేక పూజలు చేశారు. ఈసందర్భంగా ఆలయ అభివృద్ధికి రూ.1.50లక్షలు అందజేశారు. అదేవిధంగా నల్లగొండ వార్డు కౌన్సిలర్ పిల్లి రామరాజు ప్రత్యేక పూజలు నిర్వహించి ఆలయాభివృద్ధికి రూ.లక్ష అందజేశారు. కార్యక్రమంలో వైస్ ఎంపీపీ సూదిరెడ్డి సుమలత, సర్పంచ్ బెల్లి సాలమ్మ, వేణు, లక్ష్మయ్య, నరేందర్‌రెడ్డి, సైదిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ఎంపీ ప్రత్యేక పూజలు



ధ్వజస్తంభానికి ప్రత్యేక పూజలు చేస్తున్న ఎంపీ కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి

ఎంపీ కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి ఆంజనేయ స్వామి ఆలయాన్ని దర్శించుకుని ధ్వజస్తంభానికి ప్రత్యేక పూజలు చేశారు. ఆలయ అభివృద్ధికి రూ.2.50లక్షలు అందజేస్తానని హామీ ఇచ్చారు. ఆయన వెంట జెడ్పీటీసీ పుల్లెంల సైదులు, కార్యకర్తలు తదితరులున్నారు.

కబడ్డీ విజేతలకు బహుమతుల అందజేత



బహుమతులు అందజేస్తున్న ఎంపీ

మిర్యాలగూడ: బీఆర్ఎస్ పాలనలోనే దేవాలయాలు అభివృద్ధి చెందుతున్నాయని రాజ్యసభ సభ్యుడు బడుగుల లింగయ్యయాదవ్ అన్నారు. మంగళవారం రాత్రి వేములపల్లి మండలంలోని ఆమనగల్లు గ్రామంలో శ్రీపార్వతీ రామలింగేశ్వర స్వామి జాతర సందర్భంగా నిర్వహించిన కబడ్డీ, కోలాట పోటీల్లో విజేతలకు ఎస్‌బీఆర్ ఫౌండేషన్ చైర్మన్ నల్లమోతు సిద్ధార్థతో కలిసి బహుమతులు అందజేశారు. కార్యక్రమంలో ఆలయ కమిటీ చైర్మన్ మేకల వెంకన్న, ఎంపీటీసీ మేక లలిత, బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు నామిరెడ్డి కరుణాకర్‌రెడ్డి, కోల పాపయ్య, గురువారావు, పేరాల కృపాకర్‌రావు, ధర్మకర్తలు జయమ్మ, సంధ్య, వెంకన్న, అంజయ్య, సతీష్, రమేష్‌రావు, శేఖర్‌రెడ్డి పాల్గొన్నారు.

వాడపల్లిలో ఎస్పీ ప్రత్యేక పూజలు



ఎస్పీ అపూర్వరావు దంపతులకు స్వామివారి చిత్రపటం అందజేస్తున్న చైర్మన్ సిద్ధయ్య

మిర్యాలగూడ: దామరచర్ల మండలంలోని వాడపల్లిలో గల శ్రీమీనాక్షి అగస్తేశ్వరస్వామి, శ్రీలక్ష్మీనరసింహస్వామి వారిని ఎస్పీ అపూర్వరావు దంపతులు బుధవారం దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా పూజారులు ఆలయ విశిష్టత తెలిపి తీర్థప్రసాదాలు, స్వామివారి చిత్రపటాన్ని అందజేశారు. అనంతరం ఎస్పీ దంపతులను శాలువాతో సన్మానించారు. కార్యక్రమంలో డీఎస్పీ వెంకటగిరి, సీఐ సత్యనారాయణ, ఎస్ఐ రవికుమార్, ఆలయ చైర్మన్ కొందూటి సిద్దయ్య, ఆశీర్వాదం, ఆనంద్ తదితరులు పాల్గొన్నారు.

సామూహిక వ్రతాలు

చింతపల్లి : మండలంలోని తీదేడు గ్రామంలో శ్రీ భవాని రామలింగేశ్వరస్వామి బ్రహ్మోత్సవాలను పురస్కరించుకొని బుధవారం ఆలయంలో సత్యనారాయణస్వామి సామూహిక వ్రతాలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయంలో అభిషేకాలు, గండదీపాలు తదితర పూజలు చేశారు. కార్యక్రమంలో సర్పంచ్ కాయితి జితేందర్‌రెడ్డి, ఉప సర్పంచ్ ధరణిపతి రమనారావు, దాసరి శ్రీనివాస్‌యాదవ్, కొరివి యాదగిరి, శ్రీదేవి, ప్రభాకర్‌రావు, పాండు రంగారావు, రజిత రాధాకృష్ణ, ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా శ్రీలక్ష్మీనరసింహస్వామి కల్యాణం

మిర్యాలగూడ: వేములపల్లి మండలంలోని సల్కునూరు గ్రామంలో ఉన్న స్వయంభూ శ్రీలక్ష్మీనరసింహస్వామి ఆలయంలో స్వామివారి కల్యాణోత్సవాన్ని బుధవారం వైభవంగా నిర్వహించారు. వేద పండితులైన కారంపూడి సింగాచార్యుల ఆధ్వర్యంలో శ్రీలక్ష్మీనరసింహస్వామిని, ఆండాలు అమ్మవారిని పట్టువస్త్రాలతో అలంకరించి కల్యాణ మండపానికి తీసుకువచ్చి కల్యాణాన్ని జరిపించారు. వివిధ గ్రామాల నుంచి భక్తులు తరలివచ్చి ప్రత్యేక పూజలు చేసి, తీర్థ ప్రసాదాలు స్వీకరించారు. కాంగ్రెస్ పార్టీ మున్సిపల్ ఫ్లోర్‌లీడర్ బీఎల్ఆర్, ఎస్‌బీఆర్ ఫౌండేషన్ చైర్మన్ నల్లమోతు సిద్దార్థ స్వామివారి కల్యాణంలో పాల్గొని ప్రత్యేక పూజలు చేశారు. భక్తులకు గణేష్ యూత్ సభ్యులు అల్పాహారం ఏర్పాటు చేశారు. నీలా భిక్షమయ్య జ్ఞాపకార్థంగా ఆయన భార్య పాండారమ్మ, కుమారుడు నీలా సత్యనారాయణ అన్నదానం నిర్వహించారు. కార్యక్రమంలో సర్పంచ్ అంకెపాక రాజు, ఎంపీటీసీ గడ్డం రాములమ్మ, వెంకన్న, పంచాంగం శేషాచార్యుల బృందం, గ్రామపెద్దలు పాల్గొన్నారు.

చిన్నగూడెం సమీపంలో..

పెద్దవూర: మండలంలోని పెద్దగూడెం గ్రామపంచాయతీ పరిధిలోని చిన్నగూడెం సమీపంలో కొలువై ఉన్న శ్రీప్రతాపగిరి లక్ష్మీనర్సింహస్వామి కల్యాణం బుధవారం అంగరంగవైభవంగా నిర్వహించారు. వేడుకకు భక్తులు అధిక సంఖ్యలో హాజరై స్వామివారిని దర్శించుకున్నారు. కార్యక్రమంలో ఎంపీపీ చెన్ను అనురాధసుందర్‌రెడ్డి, హాలియా మున్సిపల్ చైర్‌పర్సన్ పాంపాటి పార్వతమ్మశంకరయ్య, సర్పంచ్ కూన్‌రెడ్డి మల్లారెడ్డి, ఆలయ ధర్మకర్తలు, ప్రధాన పూజారులు కందాళ పిల్లలోకాచారి, బావణాచార్యులు, నాయకులు యడవెల్లి దేవేందర్‌రెడ్డి, గంపా శ్రీనివాస్‌రావు, ఉడ్తూరి నారాయణరెడ్డి, శ్యాంసుందర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

గోవృషభ కల్యాణోత్సవం

మిర్యాలగూడ: వేములపల్లి మండలంలోని ఆమనగల్లులో శ్రీపార్వతీరామలింగేశ్వరస్వామి వారి జాతర చివరి రోజైన బుధవారం గోవృషభ కల్యాణోత్సవం ఘనంగా నిర్వహించారు. కేతేపల్లి మండలం భీమారం గ్రామానికి చెందిన ఏర్పుల చౌడయ్య, కవిత దంపతులు కోడెను, కేతేపల్లి మండలానికి చెందిన చలికొలమల అనంతచారి, మంగమ్మ దంపతులు ఆలయానికి ఆవును అందజేశారు. అనంతరం వాటిని గ్రామంలో వదిలారు. కార్యక్రమంలో దేవాలయ కమిటీ చైర్మన్ నల్లమేకల వెంకన్న, బీఆర్ఎస్ గ్రామశాఖ అధ్యక్షుడు కోల పాపయ్య, గురువారావు, రామాంజనేయులు, అబ్రహం, రవి,రమేష్‌రావు, వెంకటయ్య, వెంకటనారాయణ తదితరులు పాల్గొన్నారు.



మిర్యాలగూడ: స్వామివారి కల్యాణం నిర్వహిస్తున్న వేదపండితులు



పెద్దవూర: ఉత్సవ విగ్రహాలను ఊరేగింపుగా తీసుకువస్తున్న పురోహితులు, గ్రామస్తులు